

ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా ప్రసంగాన్ని వింటున్న పట్టణ ప్రజలు

# కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

- ఆయన సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- కొత్తగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 25: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటోందని కొత్తగూడెం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన పాలనే మనకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని అన్నారు. అందుకని నియోజవకర్గ ప్రజలందరూ బీఆర్ఎస్‌ను గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ నెల 30న జరిగి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనకు అత్యధిక మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం పట్టణంలో శనివారం పర్యటించిన ఆయన.. పలు వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో రూ.3 వేల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. మరోసారి అవకాశమిస్తే నియోజకవర్గాన్ని మరింత తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పట్టణ పేదలకు, సింగరేణి స్థలాల ఆక్రమిత ప్రజలక క్రమబద్ధీకరణ పట్టాలు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. కాగా, ఆయా వార్డుల్లో ప్రచారానికి వెళ్లిన వనమాకు మహిళలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు కాపు సీతాలక్ష్మి, కాసుల ఉమారాణి, రావి మమత, బాలిశెట్టి సత్యభామ, సాహేరాబేగం, కేశంశెట్టి సుజాత, మాదా సత్యవతి, మాచర్ల రాజకుమారి, కూరపాటి విజయలక్ష్మి, వనచర్ల విమల, గుమ్మడెల్లి కళ్యాణి, అఫ్జలునీసా బేగం, అజ్మీరా సుజాత, కౌడగాని పరమేశ్, వేముల ప్రసాద్, బండి నర్సింహారావు, రుక్మాంగధర్ బండారి, అంబుల వేణుగోపాల్, యరమల శ్రీనివాసరెడ్డి, బోయిన విజయ్‌కుమార్, పాలోజు సత్యనారాయణ చారి, కాసుల వెంకట్, రావి రాంబాబు, ఎంఏ రజాక్, మహ్మద్ యూసుఫ్, విజయ్‌కుమార్, సుందర్‌రాజు, పిడుగు శ్రీను, కూరపాటి సుధాకర్, కోసున వాసు, అజ్మీరా పూర్ణ, గుమ్మడెల్లి దుర్గ, సుందర్‌రాజు, మాదా శ్రీరాములు, పిల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీకి ఓట్లడిగే అర్హత లేదు

- సీఎం కేసీఆర్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- భద్రాచలం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

భద్రాచలం, నవంబర్ 25: కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. ఏమీ చేయని కాంగ్రెస్ బీజేపీలకు ప్రజలను ఓట్లు అడిగే అర్హతే లేదని స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలో శనివారం పర్యటించిన ఆయన.. పలు కాలనీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందని ఇల్లు లేదని స్పష్టం చేశారు. ఇక్కడ అద్భుత పథకాలు ఉండడం వల్లనే అనేక రాష్ట్రాల ప్రజలు ఇలాంటి పథకాలను కోరుకుంటున్నారని అన్నారు. తాను స్థానికుడినని, భద్రాచలంలో ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి చదువుకున్నానని, వైద్యుడిగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నానని అన్నారు. పేదలకైతే ఫీజు కూడా తీసుకోకుండా వైద్యం చేస్తున్నానని అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పోటీ చేస్తున్న తనకు ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. భద్రాచలంలో రామాలయం అభివృద్ధికి, కరకట్ట నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు, బీఆర్ఎస్ నాయకులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, తాండ్ర రమణారావు, తాండ్ర నరసింహారావు, రేపాక పూర్ణ, లకావత్ వెంకటేశ్వర్లు, రత్నం రమాకాంత్, నర్రా రాము, దారపునేని రాంబాబు, మామిడి పుల్లారావు, దుద్దుకూరి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం ముందు భాగాన వెళ్తున్న ర్యాలీ

## ఇందిరమ్మ ఇళ్లలో..

# ఇచ్చింది తక్కువ.. బుక్కింది ఎక్కువ..

- తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణం
- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం
- ఐదేళ్లలో 2,500 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇచ్చాం
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 25: తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. వారి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ అరిగోస పడ్డారని అన్నారు. వారు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు ఇచ్చిందని తక్కువని, ఆ పార్టీ నేతలు బుక్కింది ఎక్కువని దుయ్యబట్టారు. ఖమ్మం నగరంలో శనివారం పర్యటించిన ఆయన.. పలు డివిజన్లలో రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. 21వ డివిజన్‌లో పార్సీబంధం, మాణిక్యంనగర్, పాకబండబజార్‌లలో ప్రజలను పేరుపేరునా పలుకరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం భూమి పుత్రుడినైన తనను గెలిపిస్తే ఇక్కడి ప్రజల మధ్యే ఉంటానని, వారి కష్టసుఖాల్లో తోడునీడగా నిలుస్తానని అన్నారు. బయటి వ్యక్తులను ఆదరిస్తే వారు గెలిచినా, ఓడినా మళ్లీ ఇక్కడ కన్పించరని అన్నారు. తాను మంత్రిగా ఉన్న ఈ ఐదేళ్లలో ఖమ్మంలో 2,500 డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి పేదలకు అందించామని అన్నారు. తనను మరోసారి గెలిపిస్తే 10 వేల మంది పేదలకు ప్రభుత్వ స్థలాలు పంపిణీ చేసి గృహలక్ష్మి పథకం ద్వారా వాటిల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. గతంలో నగర ప్రజలంతా తాగునీటి కోసం అలమటించేవారని, కొంతమందైతే ట్యాంకర్లతో నీళ్లు తెప్పించుకునేవారని గుర్తుచేశారు. కానీ తాను వచ్చాక ఇంటింటికీ నల్లా కనెక్షన్లు పెట్టించానని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో మిషన్ భగీరథ ద్వారా శుద్ధజలాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే నూతన మ్యానిఫెస్టో అమలవుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో తనపై పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో ఇక్కడ ఏ అభివృద్ధీ చేయలేదని అన్నారు. కానీ ఇక్కడ తాను చేసిన అభివృద్ధిని అతను చేసినట్లుగా ఇప్పుడు చెప్పుకుంటూ ఇక్కడి ప్రజలను ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు ఆళ్ల నిరీశ, ప్రశాంతలక్ష్మి, కర్నాటి కృష్ణ, బీఆర్ఎస్ నేతలు అమరగాని వెంకన్న, పల్లా రాజశేఖర్, షకీనా తదితరులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.



రోడ్‌షోలో మంత్రి అజయ్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న డివిజన్ ప్రజలు

# గోస తీర్చిన కేసీఆర్‌కు బాసటగా నిలుద్దాం

- పోడు పట్టాలిచ్చిన ప్రభుత్వానికి అండదండగా నిలబడదాం
- దశాబ్దాల తాగునీటి గోడు తీర్చిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్
- అశ్వాపురం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

అశ్వాపురం, నవంబర్ 25: నియోజకవర్గ ప్రజల గోస తీర్చిన సీఎం కేసీఆర్‌కు బాసటగా నిలుద్దామని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ అభ్యర్థి రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఏళ్లనాడు పోడు సమస్యకు పరిష్కారం చూపి అర్హులందరికీ పోడు పట్టాలు అందించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండదండగా నిలబడదామని అన్నారు. ముఖ్యంగా పోడు పట్టాల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన సీఎం కేసీఆర్.. మన్యం ప్రజల గుండెల్లో నవయుగ కుమ్రంభీంగా నిలిచారని అన్నారు. అశ్వాపురం మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. అశ్వాపురం ఎస్సీ కాలనీ, కొమ్ముగూడెం, తురుమలగూడెం, గొందిగూడెం, కొత్తూరు, వేములూరు, ఎలుకలగూడెం, గొందిగూడెం, భీమవరం, రామవరం, కోరెంవారిగుంపు, బండ్లవారిగుంపు, వెంకటాపురం, మామిళ్లవాయి, తుమ్మలచెరువు, తుమ్మలచెరువు కొత్తూరు, మొండికుంట, మల్లెలమడుగు, సత్యనారాయణపురం, రామచంద్రాపురం, నెల్లిపాక, నెల్లిపాక బంజర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అందించిన పథకాలను చరిత్రలో మరెవ్వరూ అందించలేదని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సూదిరెడ్డి సులక్షణ, కంచుగట్ల వీరభద్రం, కోడి అమరేందర్, వెన్న అశోక్‌కుమార్, కందుల కృష్ణార్జున్, గోపిరెడ్డి, లక్ష్మారెడ్డి, జాలె రామకృష్ణారెడ్డి, మర్రి మల్లారెడ్డి, కొల్లు మల్లారెడ్డి, ఈదర సత్యనారాయణ, కొర్సా దుర్గారావు, పాయం భద్రయ్య, పోరెడ్డి విజయలక్ష్మి, తోకల లత తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో ర్యాలీగా వెళ్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

**రేగాకు మద్దతు: పూల రవీందర్**

నియోజకవర్గంలో దళితబంధు అమలయ్యేలా సీఎం కేసీఆర్‌తో చర్చించి దళితుల పక్షాన నిలిచిన ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకు తమ సంఘం మద్దతునిస్తోందని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కర్నె మురళి ఆధ్వర్యంలో అశ్వాపురం ప్రచారంలో రేగాను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి మద్దతు తెలియజేశారు.

# ప్రతి కుటుంబానికీ కేసీఆర్ రూ.5 లక్షల బీమా

- రైతుబీమాలా పేదలకు అందించాలన్నదే సీఎం ఆలోచన
- ఆయనను మరోసారి గెలిపిస్తే నూతన మ్యానిఫెస్టో అమలు
- అశ్వారావుపేట ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి 'మెచ్చా'

అశ్వారావుపేట, నవంబర్ 25: అద్భుతమైన రైతుబీమా పథకం మాదిరిగానే రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికీ రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఆలోచన చేశారని బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ విషయంతోపాటు ఇంకా మరిన్ని సంక్షేమ పథకాలను నూతన మ్యానిఫెస్టోలో చెప్పారని అన్నారు. కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే ఇలాంటి అద్భుత పథకాలు మరిన్ని అమలవుతాయని అన్నారు. అలాగే, ఇక్కడి ప్రజల అభీష్టం మేరు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ అభివృద్ధిని గమనించి ఈ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అశ్వారావుపేట మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. అశ్వారావుపేటతోపాటు పేరాయిగూడెం, గుర్రాలచెరువు, అల్లిగూడెం పంచాయతీల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తున్నానని, ప్రధానమైన ప్రభుత్వ కార్యాలయాలను కూడా నియోజకవర్గానికి తీసుకొచ్చానని వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సహకారంతో అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి గెలిస్తేనే మరిన్ని పథకాలు వస్తాయని, ప్రజలు గమనించిన బీఆర్ఎస్ వెంటే ఉండి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చాకు పూలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

**ప్రచారానికి బ్రహ్మరథం..**

కాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామాల్లో ఆయనపై పూలవర్షం కురిపిస్తున్నారు. తిలకం దిద్ది, హారతిపట్టి ఘన స్వాగతం పలుకుతున్నారు. కాగా, శనివారం ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు సున్నం నాగమణి, జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, చిట్లూరి ఫణీంద్ర, పద్మావతి, భూక్యా ప్రసాద్, వగ్గెల పూజ, మహిపాల్, సీతారామస్వామి, జేకేవీ రమణారావు, ప్రకాశ్‌రావు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, తాడేపల్లి రవి, గుడవర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.